## ధర్మపురిలో రద్దీ

ధర్మపురి, ఫిబ్రవరి 26: ధర్మపురి క్షేత్రంలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. భక్తులు మొదట గోదావరి నదిలో పుణ్యస్నానాలాచరించి సంకల్పాది పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయమైన లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో భక్తులు స్వామివార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఆలయంలో అన్నదాన వితరణ చేశారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

జగిత్యాల, ఫిబ్రవరి 26: ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని, క్రమశిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాధించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆకాంక్షించారు. ఈనెల 26 నుంచి మార్చి 1 వరకు దేశ వ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'మేక్ ఏ రైట్ స్టార్ట్-బికాం ఫైనాన్షియల్లీ స్మార్ట్' అనే అంశంపై నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టరేట్‌లో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డితో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, ఎస్బీఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చీఫ్ మేనేజర్లు గజేందర్, అప్పారావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

జగిత్యాల, ఫిబ్రవరి 26: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించి, తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి పింఛన్ల మంజూరు, భూ సమస్యలు, వ్యక్తిగత, కుటుంబ సమస్యలపై వచ్చిన 26 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు.

# బీఆర్ఎస్ పాలనలో కార్పొరేట్‌కు దీటుగా గురుకులాలు

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- జ్యోతిబాపూలే విద్యాలయం ఆకస్మిక తనిఖీ

మెట్‌పల్లి, ఫిబ్రవరి 26: మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం, సకల వసతులతో కార్పొరేట్‌కు దీటుగా పేద విద్యార్థుల కోసం బీఆర్ఎస్ పాలనలో గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం ఉదయం మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపేట (మెట్లచిట్టాపూర్)లోని జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో వసతులు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, విద్యకు సంబంధించి అంశాలపై ప్రిన్సిపాల్‌ను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం బాలుర, బాలికలకు ప్రత్యేక గురుకులాలను ఉన్నత ప్రమాణాలతో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రారంభించారన్నారు. విద్యాభివృద్ధి

మెట్‌పల్లి: విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోసం తమ ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మారు సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

### 'కల్యాణలక్ష్మి' లబ్ధిదారులకు తులం బంగారం అందించాలి

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 26: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 1,00,116తో పాటు తులం బంగారం అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 35 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.1,00,116 చొప్పున మొత్తం రూ.35,04,060 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అమలు చేసిన కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరంగా మారిందన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే కల్యాణలక్ష్మి కింద నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల శంకర్‌రెడ్డి, నాయకులు ఆరెళ్ల రాజాగౌడ్, కందరి ప్రతాప్‌రెడ్డి, ఇట్టెడి భూమారెడ్డి, నోముల వినోద్, సదిరం గంగాధర్, కోరెపు రవి పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

కొడిమ్యాల, ఫిబ్రవరి 26: మండలంలోని అన్ని గ్రామాల్లో మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మేన్నేని స్వర్ణలత పేర్కొన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు పరమేశ్వరి, తహసీల్దార్ రాజమణి, ఎంపీడీవో ఇనుగొండ స్వరూపతో కలిసి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడారు. ఐదేండ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఇండ్లలో ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ప్రసాద్, ట్రాన్స్‌కో ఏఈ రఘునాథ్, సీహెచ్‌వో రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

కథలాపూర్, ఫిబ్రవరి 26: వేసవిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలవారీగా ప్రస్తుతం ఉన్న నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు గ్రామాల్లో పైపులైన్ లీకేజీ సమస్యలున్నట్లు ప్రస్తావించడంతో త్వరగా మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీవో శంకర్, ఎంపీవో తౌఖీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు సామాజిక సేవ చేయాలి

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 26: మహిళా సంఘాల సభ్యులు సామాజిక కార్యక్రమాల్లో మరుగ్గా పాల్గొనాలని, గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని జగిత్యాల అర్బన్, రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు రమాదేవి, విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం జగిత్యాల సెర్ప్ కార్యాలయంలో మండల సమాఖ్య, వీవోఏల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళా సంఘాలకు సంబంధించిన ఆదాయాభివృద్ధి చేపడుతూ.. బ్యాంక్ లింకేజీలో రెండు మండలాలు వంద శాతం ప్రగతి సాధిస్తుండడం అభినందనీయమన్నారు. ఎంపీడీవోలను సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, సీసీలు, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు, ఆయా గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, వీవోఏలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ రాకముందే రుణమాఫీ చేయాలి

కథలాపూర్, ఫిబ్రవరి 26: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎంపీ ఎన్నికల కోడ్ రాకముందే వరి పంటకు రూ. 500 బోనస్, రూ. 2 లక్షల రుణమాఫీ విషయంలో జీవో జారీ చేయాలని రైతు ఐక్య వేదిక జిల్లా నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసి కథలాపూర్ పోస్టాఫీసు ద్వారా పంపారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామంటే నమ్మి ఓట్లు వేశామని, యాసంగి పంట కోత దశకు వస్తున్నప్పటికీ రైతుల ఖాతాల్లోకి డబ్బులు రాకపోవడం దారుణమన్నారు. రుణమాఫీ రూ.2 లక్షలు మంజూరు విషయంలో ప్రభుత్వం విధివిధానాలు తయారు చేసి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. సమావేశంలో ముస్కు కృష్ణారెడ్డి, పుర్కుటపు సంతోష్‌రెడ్డి, పుర్కుటపు నరేందర్‌రెడ్డి, మేగ్యానాయక్ పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

మల్యాల, ఫిబ్రవరి 26: కరీంనగర్‌కు చెందిన వన్ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ముత్యంపేట కొండగట్టు దిగువన ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీల విజేతలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా పోటీల వల్ల యువతలో స్నేహసంబంధాలు మెరుగుపడుతాయన్నారు. ముత్యంపేట జట్టు విజేతగా, గంగాధర జట్టు రన్నరప్‌గా నిలువగా నగదు బహుమతితో పాటూ ట్రోఫీలను అందజేశారు.

## 'అబాకస్'లో కోరుట్ల విద్యార్థిని ప్రతిభ

విద్యార్థినికి ప్రశంస పత్రం అందిస్తున్న నిర్వాహకులు

కోరుట్ల, ఫిబ్రవరి 26: పట్టణానికి చెందిన రైజింగ్ స్కూల్ విద్యార్థిని మంద గంగోత్రి అబాకస్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచింది. విశ్వం ఎడ్యుకేషనల్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ ప్రతిభ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించింది. సంస్థ వ్యవస్థాపకుడు ప్రసాద్, ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్‌రావు, విద్యార్థిని గంగోత్రికి ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఇక్కడ డైరెక్టర్లు కుడేల లిఖిత, సహజాన్, మోహన్, తదితరులున్నారు.

## నిందితుడి రిమాండ్

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి26: ఓ చోరీ కేసులో నిందితుడికి రిమాండ్ విధించారు. పోలీసుల వివరాల ప్రకారం..అనంతారం గ్రామానికి చెందిన జంగ కొమురయ్య ఇంట్లో ఈనెల 21న చోరీ జరిగింది. బీరువాలో దాచిన 16తులాల వెండి పట్టగొలుసులు, నగదు దొంగిలించారు. దీంతో కొమురయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు. జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీఖాన్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ నాగపురి సుధాకర్, సిబ్బందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సోమవారం తిప్పన్నపేట శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా బైక్‌పై అనుమానాస్పదంగా వస్తున్న ఎండపెల్లి మండలం కొండాపూర్‌కు చెందిన దాసరి రాజును విచారించారు. అనంతారంలో చోరీ చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. 16తులాల వెండి పట్టగొలుసులు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల కోర్టు మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరుచగా, రాజుకు రిమాండ్ విధించారు.

# బండి సంజయ్ అబద్ధాలు ఆడుతున్నాడు

- సమైక్య పాలన కోరుకుంటున్న రేవంత్
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మాట్లాడుతున్న రవిశంకర్

కొడిమ్యాల, ఫిబ్రవరి 26: అధికారం కోసం బండి సంజయ్ విజయ సంకల్ప యాత్రలో పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అబద్ధాల హామీలు, కుల, మతాల పిచ్చితో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయన్నారు. రెండు పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. పదేండ్లు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని నిధులు తెచ్చాడో చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు కరువుతో ఇబ్బందులు పడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ యాత్రలు చేస్తూ కాంగ్రెస్ పెద్దల వద్ద మోకారిల్లుతున్నాడన్నారు. రేవంత్ రెడ్డి సమైక్య పాలన కోరుకుంటున్నాడన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఎంపీటీసీ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కృష్ణారావు, మహిపాల్ ఉన్నారు.

## బాధితులకు పరామర్శ

కొడిమ్యాల, ఫిబ్రవరి 26: కోనాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మొగిలిపాలెం వెంకటేశం భార్య విమల అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబసభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమవారం పరామర్శించారు. కోనాపూర్‌కు చెందిన కాసార్ల సత్యానారాయణ తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కార్యకర్త ఎండీ సల్మాన్ తండ్రికి అనారోగ్యం కారణంగా ఆపరేషన్ నిర్వహించగా, ఆయనను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు తదితరులున్నారు.

## పాఠశాలకు బెంచీలు అందజేత

సారంగాపూర్, ఫిబ్రవరి26: పెంబట్ల-కోనాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 20 బెంచీలు, ఉపాధ్యాయులకు బోధన ఉపకరణలు సోమవారం విరాళంగా అందజేశారు. సంస్థ ప్రతినిధులు నైనిక, సుహాస్, హరిహరన్ సుమారు రూ. లక్ష విలువ చేసే వస్తువులను అందజేశారు.

## శివదీక్షాపరుల శోభాయాత్ర

కథలాపూర్, ఫిబ్రవరి 26: పోతారంలో శివ దీక్షాపరులు సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. పల్లకీలో శివుడి చిత్రపటాన్ని ఉంచి అన్ని వీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. దీక్షాపరులు ఆట, పాటలతో సందడి చేశారు.

## ఉచిత వైద్య శిబిరం

మల్లాపూర్, ఫిబ్రవరి 26: రాఘవపేటలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన నరేశ్ మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో సోమవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత వైద్యుడు కండ్లి నరేష్ ఆధ్వర్యంలో 80 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## వైద్యుల కోసం ఇంటర్వ్యూలు

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 26: బస్తీ దవాఖానాల్లో వైద్యులుగా పనిచేసేందుకు ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారు ఈ నెల 28న జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగే వాక్‌ఇన్ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటలో తెలిపారు. జిరాక్స్ సెట్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు వెంట తెచ్చుకోవాలన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 26: జాతీయ ఆరోగ్య మిషన్‌లో ఒప్పంద ప్రాతిపదికన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టుల భర్తీకి ఎంబీబీఎస్, బీఏ ఎంఎస్, బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు మార్చి 2లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫాం, నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం htttps:// jagtial.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. 28 పోస్టులకు గానూ నేటి నుంచి మార్చి 2లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## సీసీ పనులు ప్రారంభం

పెగడపల్లి, ఫిబ్రవరి 26: దోమలకుంటలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సోమవారం రూ.10 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ శంషేర్‌అలీ, పంచాయతీ కార్యదర్శి వంశీవర్ధన్, మాజీ సర్పంచు మణెమ్మ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

## రాముడి ఆలోచన విధానాన్ని పాటించాలి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి 26: ఓట్ల కోసం రాముడి పేరు చెప్తే దేవుడు సహించడని, ప్రజాస్వామ్యయుతంగా, కుల మతాలకు అతీతంగా పని చేయాలని, రాముడి ఆలోచన విధానాన్ని పాటించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి హితువు పలికారు. జగిత్యాల ఇందిరాభవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ నేతలు విజయ సంకల్పయాత్రలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం కాదు, సమాజంలోని నిరుపేద వర్గాల సంక్షేమం కోసం పనిచేయాలని చురకలంటించారు. కాంగ్రెస్ చరిత్ర తెలుసుకోవాలన్నారు. పితృ వాక్య పరిపాలకుడు, రాముడితో మోదీకి పోలికపెట్టడం వారి అవివేకానికి నిదర్శనమనానరు. దేశ రాజధాని సరిహద్దుల్లో కనీస మద్దతు ధర కోసం రైతులు ధర్నా చేస్తుంటే కేంద్రం స్పందించకపోవడం బాధాకరమన్నారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌కు ఎన్నికలు సమీపిస్తున్నాయని మల్లాపూర్ చక్కర ఫ్యాక్టరీ ఇప్పుడు గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు 20 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యం ఉపయోగించుకున్నారన్నారు. జగిత్యాలలో కోదండ రామాలయం, ఎల్లమ్మ ఆలయాలు, దగ్గులమ్మా ఆలయం నిర్మించామన్నారు.

## డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా

జగిత్యాల, ఫిబ్రవరి 26: జిల్లాలో ఫిబ్రవరి నెలకు గానూ రోజు వారీ కేటాయించిన కోటా 3.546 మిలియన్ యూనిట్లకు గానూ 24 గంటల నిరంతరాయ సరఫరా చేస్తూ పెరిగిన డిమాండ్‌కు తగినట్లు సరఫరా చేస్తున్నామని విద్యుత్ శాఖ జిల్లా అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లాలో ఇచ్చిన రోజు వారి కోటా కంటే అధికముగా నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి సబ్ డివిజన్ వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు అందిస్తున్నామన్నారు.

## ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం

పెగడపల్లి, ఫిబ్రవరి 26: వెంగళాయిపేటలోని శివ-ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి గానూ అదే గ్రామానికి చెందిన చెట్ల కిషన్ సోమవారం రూ. లక్ష విరాళం అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కిషన్ మరో రూ.50 వేలను ఆలయానికి విరాళంగా అందజేశాడు.

## ఆయిల్ పామ్, మామిడి తోటల పరిశీలన

పెగడపల్లి, ఫిబ్రవరి 26: మద్దులపల్లి, ల్యాగలమర్రిలో సోమవారం ఆయిల్ పామ్, మామిడి తోటలను ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ఎం.స్పందన పరిశీలించారు. యాజమన్య పద్ధతులు, చీడ పీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.

## నూతన నియామకం

కోరుట్ల, ఫిబ్రవరి 26: పట్టణంలో సోమవారం కోరుట్ల, మెట్‌పల్లి డ్రైవింగ్ స్కూల్ అసోసియోషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జక్కుల ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా రజాక్, ప్రధాన కార్యదర్శిగా శశికాంత్ రెడ్డి, కోశాధికారిగా అమర్‌నాథ్, కార్యవర్గ సభ్యులను, సలహాదారులను ఎన్నుకున్నారు.

## క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం

రాయికల్, ఫిబ్రవరి 26: రాయికల్ మండల క్లబ్ ఆధ్వర్యంలో భీమన్న జాతర సందర్భంగా యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాయికల్, భీమన్న జాతర సందర్భంగా మండల క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు యువకులకు నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన టీంలకు సోమవారం ఎమ్మెల్సీ, జడ్పీ చైర్‌పర్సన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడారు. మండల క్లబ్‌లో జిమ్ ఏర్పాటుకు రూ. 5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కాగా మండలంలోని ఇటిక్యాల గ్రామంలో అంబేద్కర్ మాల సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ సంఘం భవనానికి మిగిలిన పనుల నిమి

బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వసంత

త్తం రూ.ఐదు లక్షలు మంజూరు చేస్తానని జీవన్‌రెడ్డి ప్రకటించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సంధ్యారాణి, మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, మండల క్లబ్ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ ఖయ్యూం, ఎస్ఐ అజయ్, సింగిల్‌విండో చైర్మన్ మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ రాధ, మాజీ సర్పంచ్ లావణ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు

ఇబ్రహీంపట్నంలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 26: జిల్లాలో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు పరీక్షల కన్వీనర్ నారాయణ తెలిపారు. జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఒక మోడల్ స్కూల్, 13 ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 14,542 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. జనరల్ విద్యార్థులు 12,400, ఒకేషనల్ విద్యార్థులు 2142 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రానికి అనుమతించబడదని సూచించారు. జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరితో పాటు డీఈఓసీ బృందం, కన్వీనర్ పరీక్షల నిర్వహణను పరిశీలిస్తారన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, ప్రింటెడ్ మెటీరియల్ వెంట తీసుకురావద్దని సూచించారు. ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థులు టెలిమానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 లేదా 18009 14416కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఈ ఉచిత సర్వీస్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వడంలో ఇబ్బంది కలిగిస్తే, పరీక్షల కన్వీనర్ నారాయణ మొబైల్ నెంబర్ 7997994356కు తెలుపాలని సూచించారు. కాగా ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షాకేంద్రాన్ని తహసీల్దార్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు అందించారు.

## బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధిగా రాజేశ్

ఇబ్రహీంపట్నం, పిబ్రవరి 26: అమ